క్లుప్తంగా

నేడు పలు గ్రామాల్లో రోడ్డు షో

తెనాలిఅర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు కొల్లిపర మండల పరిధిలోని కొల్లిపర, సిరిపురం గ్రామాల్లో రోడ్డు షో నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. రోడ్డు షోలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



తెనాలిఅర్బన్: రత్నం చారిటబుల్ ట్రస్ట్ తెనాలి ఆధ్వర్యంలో చెంచుపేటలోని ది పవర్ ఆఫ్ హోలీ మైటీ మినిస్ట్రీస్ చర్చిలో శనివారం 30 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవరెండ్ గేరా పీటర్ మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు దేవరపల్లి టైటాస్, పాస్టర్ జాన్ మోజెస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్



తెనాలిఅర్బన్: పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి శనివారం నిర్వహించిన పాలిసెట్–2024 పరీక్ష తెనాలిలో ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జూనియర్ కాలేజీ, మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో పరీక్షలు జరిగాయని అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరిగింది. సుమారు 750 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు చెప్పారు.

ముగిసిన రక్షణ సువార్త సభలు



తెనాలిరూరల్: పట్టణ రామలింగేశ్వరపేట గురవయ్య కాలనీలో పాస్టర్ జి. ఐజక్‌కుమార్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న రక్షణ సువార్త సభలు శుక్రవారం రాత్రితో ముగిశాయి. ఈ సభలలో చివరి రాత్రి తెనాలి టౌన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాన్ పాల్ పినపాటి వాక్య సందేశం అందించారు. ప్రేమ, కరుణ, శాంతి క్రీస్తు మార్గమని ఆయన చెప్పారు. దైవ సందేశం అందించిన బిషప్‌ను పాస్టర్లు ఈ సందర్భంగా సత్కరించారు. బ్రదర్ ఆనందన్న అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తెనాలి టౌన్ పాస్టర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎ. భాను ప్రసాద్, గద్దం జాన్ బాబు, కోఆర్డినేటర్లు మార్పు స్టీఫెన్, రత్న రాజు, పాస్టర్ గాబ్రియేలు, బ్రదర్ కరుణాకర్, పలువురు దైవ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



తెనాలిఅర్బన్: రజక వాలంటీర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మారీసుపేట రెండు గేట్ల మధ్యలో శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని 24వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ పెదలంక లక్ష్మీలావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్‌వీఎస్ ద్వారా 2017 నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో రెండు చలివేంద్రాలను ప్రతి ఏడాది వేసవి కాలంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సొసైటీ అధ్యక్షుడు పోతార్లంక ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. అనంతరం పెదలంక నాగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకటేశ్వరరావు, వెంకట నాంచారయ్యల సహకారంతో మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌వీఎస్ ప్రధాన కార్యదర్శి పెటేటి శ్రీనివాస్, ఫణిదెపు దుర్గ, మోపిదేవి శ్రీనివాస్, శివరామకృష్ణ, పోతార్లంక శ్రీనివాస్, కొల్లూరు శ్రీనివాస్, సిహెచ్.శివనాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సున్నావడ్డీని కొనసాగించడం శుభ పరిణామం



వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. వాటి వలన మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యారు. వైఎస్సార్ సీపీ ప్రకటించిన మేనిఫెస్టోలో సున్నావడ్డీ పథకాన్ని కొనసాగించడం శుభపరిణామం. దీనివలన ఎంతో మంది మహిళలకు ఆర్థిక చేయూత లభిస్తుంది.

– ఎ.గంగాభవాని, తెనాలి



రూ.3 లక్షల వరకు సున్నావడ్డీ రుణాలు ప్రకటించడం హర్షణీయం



మహిళలకు సంబంధించిన రుణాలను సున్నా వడ్డీ కింద గత ప్రభుత్వం అందజేసింది. దాని వలన మా గ్రూపు సభ్యులకు మేలు జరిగింది. సీఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టోలో దాని పరిమితిని రూ.3 లక్షలకు పెంచడం హర్షణీయం. దీని వలన డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఎంతో మేలు జరగనుంది.

జి.శాంతి, తెనాలి.

సంక్షేమ ప్రభుత్వానికి ప్రజాబలమే అండ

- ఐదేళ్లలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయండి
- జనసేన పార్టీ అభ్యర్థి మనోహర్ గడిచిన ఐదేళ్లలో ఎన్నిసార్లు చక్రాయపాలెం వచ్చారో ఆలోచన చేయండి
- వైఎస్సార్ సీపీ తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్
- చక్రాయపాలెం, జెముడుబాడు, దావులూరు, తూములూరు, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా హారతులు పట్టిన మహిళలు



చక్రాయపాలెంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ హారతి ఇస్తున్న మహిళలు



చక్రాయపాలెం రోడ్‌షో లో ప్రజలకు అభివాదం చేస్తున్న శివకుమార్



రోడ్ షోలో తీన్మార్‌లు, డీజేలు, డప్పులతో సందడి చేస్తున్న అభిమానులు

చక్రాయపాలెం (కొల్లిపర): ప్రతి కుటుంబానికీ ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అందించి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించి, అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చక్రాయపాలెం, జెముడుబాడు, దావులూరు, తూములూరు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్ పార్టీ నాయకులతో కలసి శనివారం సాయంత్రం రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. చక్రాయపాలెంలో మహిళలు హారతి ఇచ్చి గుమ్మడికాయతో దిష్టి తీసి విజయ తిలకం పెట్టి ఆశీర్వదించారు. గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభించారు.

ఈ సందర్భంగా రోడ్ షోలో శివకుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో చక్రాయపాలెం గ్రామం నుంచి 68ఓట్లు మాత్రమే వైఎస్సార్ సీపీకి వచ్చాయని, జనసేనకు సుమారు 1600 ఓట్లు వచ్చాయన్నారు. టీడీపీకి సుమారు 176 ఓట్లు వచ్చాయన్నారు. 2014లో కూడా ఇదే విధంగా ఓట్లు నమోదు అయినట్లు గుర్తు చేశారు. గత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి తక్కువ ఓట్లు వచ్చాయని ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదన్నారు. ఈ గ్రామ సంక్షేమానికి కుల, మత, రాజకీయ బేధాలు చూపకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఈ ఐదేళ్లలో చక్రాయపాలెం గ్రామంలో అమ్మఒడి ద్వారా సుమారు 225 మంది విద్యార్థులకు ప్రతి ఏటా రూ.15 వేలు, 530 మంది రైతులకు రైతు భరోసా ద్వారా ప్రతి సంవత్సరం రూ.13,500లు, 388 మంది పింఛనుదారులకు వారి ఇంటివద్దకే పింఛను అందిస్తున్నట్లు వివరించారు. విద్యాదీవెన, వసతి దీవెన పథకాల ద్వారా ఉన్నత చదువులు చదువుతున్న సుమారు 253 మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించటం జరిగిందన్నారు.వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ఈ గ్రామంలో లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలో సుమారు రూ.18 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. గ్రామంలో 35 మందికి నివేసన స్థలాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఐదేళ్లలో తాను నిత్యం స్థానికంగా ఉంటూ ప్రజలకు సంక్షేమం అందించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు.

గత ఎన్నికల్లో జనసేన పార్టీకి అత్యధికంగా ఓట్లు వేసిన ఈ గ్రామానికి తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం, బీజేపీ బలపరిచిన ఉమ్మడి జనసేన పార్టీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ గడిచిన ఐదేళ్లలో ఎన్నిసార్లు వచ్చారని ప్రశ్నించారు. స్థానిక ఎంపీటీసీ ఎన్నికలలో జనసేన పార్టీ నుంచి ఈ గ్రామంలో ఒక వ్యక్తి పోటీ చేస్తే కనీసం అప్పుడు కూడా ఎన్నికల ప్రచారానికి రాని మనోహర్ ఇప్పుడు ఈ ఎన్నికలల్లో ఏ విధంగా ఈ గ్రామంలో కాపులను ఓట్లు వేయాలని అడుగుతావు అని ప్రశ్నల వర్షం కురిపించారు. చక్రాయ పాలెం గ్రామ ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఎవరు మంచి చేస్తే వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా కిలారి వెంకటరోశయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని శివకుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, సర్పంచ్‌లు చందు బాబురావు, అంబటి సంధ్యారాణి, బాణావత్ అరుణాబాయ్, ఎంపీటీసీలు రెడ్డిరౌతు బాలరాజు, అవుతు బసవపున్నారెడ్డి, మండల ఉపాధ్యక్షులు 1,2 బొల్లి ముంత పోతురాజు, అద్దంకి బోసు బాబు, పార్టీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి, పార్టీ నాయకులు చందు నాగేశ్వరరావు, రమేష్, రెడ్డిరౌతు వెంకటేశ్వరరావు, బూరెల దుర్గాప్రసాద్, మత్తే సౌభాగ్యవతి, ఇంద్రజిత్ కుమార్, కొమరాబత్తుని విజయకుమార్, కారుమంచి దయాకర్, సిద్దల కిరణ్ కుమార్ , నిమ్మాది లక్ష్మయ్య, బందిరెడ్డి సుధాకర్, ఈదా వెంకటరెడ్డి, పల్లె మధుసుదనరావు, అద్దంకి వేణుగోపాల్ గౌడ్, మర్రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, షేక్ సైదా, మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి, ఈమని హరికోటిరెడ్డి, కొల్లి రాఘవరెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, బేతాల భూషణం, మోర్ల శ్రీను, ఈమని హర్షవర్ధన్‌రెడ్డి, ఆరుమళ్ల శివారెడ్డి, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపుకు కృషి చేస్తాం



శివకుమార్‌ను సన్మానిస్తున్న జైభీమ్ ఫెడరేషన్ ప్రతినిధులు

తెనాలిఅర్బన్: తెనాలిలో వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు కృషి చేస్తామని జై భీమ్ ఫెడరేషన్ ప్రతినిధులు ప్రకటించారు. వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌ను ఆయన నివాసంలో శనివారం సంస్థ ప్రతినిధులు కలిశారు. శివకుమార్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కొెవరపు దేవయ్య, ప్రధాన కార్యదర్శి వీసా డేవిడ్ రాజు, నాయకులు కాకి దేవసహాయం, కనపర్తి రజిని, చిలకా సుమతీ, కొత్తపల్లి రామారావు, కొెవరపు రవి, మిడతల ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విఘ్నేశ్వర ఆలయ వార్షికోత్సవం

ఫిరంగిపురం: అల్లంవారిపాలెం గ్రామంలోని విఘ్నేశ్వరస్వామి ఆలయ 8వ ప్రతిష్ఠ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఆంజనేయశర్మ, పూర్ణచంద్రశాస్త్రి, పురుషోత్తమశాస్త్రి స్వామివారికి పంచామృతాలు, చందనంతో అభిషేకాలు నిర్వహించారు. గరికతో అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామిని నూతన వస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఆలయ ముఖ మండపంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాధారణ చేసి గణపతి, రుద్ర, లక్ష్మీ హోమాలను వేదపండితులు అనిల్‌శాస్త్రి నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదానం చేశారు. కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు పర్యవేక్షించారు.



వైఎస్సార్ సీపీ గెలుపు..పేదల గెలుపు



ఇంటింటి ప్రచారం చేస్తున్న సత్యనారాయణ చౌదరి

తెనాలిరూరల్: రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్ సీపీ జెండాయే అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల బతుకులు మారుతున్నాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని సత్యనారాయణ చౌదరి అన్నారు. రూరల్ మండల గ్రామం అంగలకుదురులో శనివారం సాయంత్రం నాలుగో రోజు ఆయన పార్టీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారికి గత ఐదేళ్లలో అందించిన పథకాల గురించి వివరించారు. 2019 ఎన్నికల సందర్భంగా జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో గత 58 నెలల్లో 99 శాతం అమలు చేసి రాజకీయాలంటే ప్రజలకు విశ్వసనీయత నెలకొల్పారన్నారు. కరోనా సమయంలో దేశంలో పలు రాష్ట్రాలు ఆర్థిక భారంతో సతమతం అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా చర్యలు చేపట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు వేసి తన తండ్రి అన్నాబత్తుని శివకుమార్‌ను, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, బండి హైమారావు, ఎంపీటీసీ ముప్పవరపు సంధ్యారాణి, కడియాల సురేష్, మొవ్వ ఆనంద్, ముప్పవరపు మల్లి, ఉరిటి మల్లి, ఉరిటి నాగేశ్వరరావు, తోట శ్రీకాంత్, షేక్‌బాదుల్లా, షేక్‌మీరాసా, సాధు ఏడుకొండలు, విజయ్, చుండూరు గోపి, కిరణ్ చంద్ర, నరేష్, జి.ప్రసన్నకుమారి, చిలకా సుమతి, మూకర వీరయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరం

గుడిబండివారిపాలెం(కొల్లిపర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ సంచాలకులు, గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 29 నుంచి జూన్ 7వ తేదీ వరకు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం(సమ్మర్ క్యాంప్)లు నిర్వహిస్తున్నట్లు కొల్లిపర శాఖా గ్రంథాలయాధికారి బి.సుబ్బారావు తెలిపారు.

శనివారం గుడిబండివారిపాలెం శాఖా గ్రంథాలయంలో ఆయన సమ్మర్ క్యాంప్ వివరాలు వెల్లడించారు.1 నుంచి 7వ తరగతి వరకు చదివే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు, స్టోరీ టెల్లింగ్, పేపరు క్రాఫ్ట్ ఆర్ట్, మ్యూజికల్ డ్యాన్స్, క్యారమ్స్, చెస్, డ్రాయింగ్ మొదలగు వాటిని నేర్పించటం, చదివించటం జరుగుతుందన్నారు. క్యాంప్ ఆఖరి రోజున వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించటం జరుగుతుందన్నారు. వేసవిలో ఇంటి దగ్గర ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుకు సత్కారం



శ్రీనివాసరావును సత్కరిస్తున్న నాగరాజు, సుభాష్

తెనాలి: హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ముంబయి) కోస్తాంధ్ర విభాగం, ఎస్ఎఫ్ఐ తదితర విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం రైల్వేస్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావును సత్కరించారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలు, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అందిస్తున్న సహకారానికి అభినందనగా ఈ సత్కారం చేశామని తెలిపారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కోస్తాంధ్ర అధ్యక్షుడు పల్నాటి నాగరాజు, ఎస్ఎఫ్ఐ నాయకుడు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఆయుధం



2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కమిషనర్ శేషన్న



రన్‌లో పాల్గొన్న ఉద్యోగులు, ఓటర్లు

- మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న
- తెనాలిలో విజయవంతంగా ముగిసిన 2కె రన్

తెనాలిఅర్బన్: ఓటు అనే వజ్రాయుధాన్ని సక్రమంగా ఉపయోగించడం ద్వారా మంచి పాలకులను ఎన్నుకోవచ్చని తెనాలి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా తెనాలి పట్టణంలోని రజక ఐలమ్మ పార్కు వద్ద శనివారం ఉదయం ఏర్పాటు చేసిన 2కె రన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఓటు హక్కు కల్పించిందని చెప్పారు. ఓటును అమ్ముకోకుండా సక్రమంగా వినియోగించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనూష మాట్లాడుతూ కొత్తగా ఓటు పొందిన యువతీ, యువకులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా ప్రజలకు అనేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ తమ పవిత్రమైన ఓటును ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని కోరారు. రజక ఐలమ్మ పార్కు నుంచి ప్రారంభమైన 2కె రన్ గాంధీచౌక్, బోసురోడ్డుల మీదుగా చినరావూరులోని పార్కు వరకు కొనసాగింది. అనంతరం అక్కడ ఓటు వేస్తామనే ప్రతిజ్ఞను అందరూ చేశారు. కార్యక్రమంలో పలువురు సీఐలు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది, కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేనిఫెస్టోతో పేదల ఆకాంక్షలు సాకారం

- వైఎస్సార్ సీపీ అభ్యర్థి శివకుమార్ సతీమణి పుష్ప, చైర్‌పర్సన్ రాధిక
- 10వ వార్డులో ఎన్నికల ప్రచారం



ప్రచారంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పుష్ప, రాధిక

తెనాలిఅర్బన్: పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందని వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికలు పేర్కొన్నారు. పట్టణంలోని 10వ వార్డు సంకావారి కోట్ల బజారు నుంచి శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని తెలియజేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో సీఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేసిందని చెప్పారు. అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైఎస్సార్ సీపీ నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, పల్లె శ్యాముల్, నీలి అజయ్, కావేటి నిర్మల, చెరుకూరి సురేష్, కఠారి హరీష్, పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆదినారాయణకు గౌరవ డాక్టరేట్



డాక్టరేట్ అందుకున్న ఆదినారాయణ

తెనాలి: పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల పౌరాణిక నటుడు ఆరాధ్యుల ఆదినారాయణకు జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడులోని ఊటీలో శనివారం జరిగిన స్నాతకోత్సవంలో ఈ గౌరవాన్ని ఆయనకు అందజేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.గోపికన్నన్ అధ్యక్షతన జరిగిన వేడుకలో ముఖ్య అతిథిగా గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్, జర్మనీ సభ్యుడు డాక్టర్ జార్జి ఫ్రాయిండ్ పీటర్ పాల్గొన్నారు. మీడియా డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ రాబిన్ రామ్మయ హెని, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. 'గానకోకిల' ఏపీ సుబ్బారావు తనయుల్లో ఒకరైన ఆదినారాయణ తండ్రి, సోదరుల బాటలోనే రంగస్థలానికి అంకితమయ్యారు. 1987లో హార్మోనిస్టుగా కెరీర్‌ను ప్రారంభించారు. 1994లో నటుడిగా ఆరంగేట్రం చేశారు. 1997లో శ్రీ దుర్గాభవాని నాట్యమండలితో సొంత సమాజంతో ప్రదర్శనలిస్తూ పౌరాణిక పద్య నాటకానికి ప్రాణం పోస్తున్నారు. శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, భవానీ శంకరుడు పాత్రల్లో నటిస్తున్నారు. పలు అవార్డులను స్వీకరించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నిఘా పెంపు..

- పర్యవేక్షణాధికారి స్టియార్థ్ అనిరుద్ పంకజ్
- పోలింగ్ కేంద్రాలు, పోలీస్ చెక్‌పోస్టు పరిశీలన



తాడికొండ అడ్డరోడ్డు చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న స్టియార్థ్ అనిరుద్

తాడికొండ: తాడికొండ మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం ఎన్నికల పర్యవేక్షణాధికారి స్టియార్థ్ అనిరుద్ పంకజ్ పరిశీలించారు. లాం, తాడికొండ, పలు గ్రామాల్లోని సమస్యాత్మక కేంద్రాలు, తాడికొండ అడ్డరోడ్డులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును సందర్శించిన ఆయన ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. డబ్బు, మద్యం అక్రమ తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీ షీటర్లు వివాదాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట తాడికొండ సీఐ సీహెచ్ ప్రభాకర్, ఎస్ఐ వెంకటయ్య పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మే 2 నుంచి బైబిల్ స్కూల్ తరగతులు

తెనాలిఅర్బన్: టీవోజీ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మే 2, 3, 4 తేదీల్లో వెకేషన్ బైబిల్ స్కూల్ ఉచిత తరగతులను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అత్తోట హేమలత, అత్తోట ప్రభాకర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 12.30 గంటల వరకు తరగతులు జరుగుతాయని చెప్పారు. బైబిల్‌కు సంబంధించిన పాటలు, స్కిట్‌లు, గేమ్స్, తదితర వాటిపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మారీసుపేట రెండు గేట్ల మధ్యలోని దయమణి జోసఫ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో తరగతులు జరగనున్నట్లు వివరించారు. చిన్నారులు, యువకులు పాల్గొనాలని కోరారు.